# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక, ఫిబ్రవరి, 2018 ₹ 30

ISSN 2454–4329

Scanned with CamScanner

# మిసిమి

## ఫిబ్రవరి 2018 నెల సూచికలు...




కమ్మతెమ్మెరలు : ఉత్తరాలు... 5

రుక్మిణీదేవి అరుండేల్ : ప్రొ. రావినూతల సత్యనారాయణ... 7

సప్త సహోదరీల ప్రాంతం – ఈశాన్య భారతం : ముకుంద రామారావు... 16

అధ్యాపక త్రయం : యం.వి. భారతలక్ష్మి... 21





అవధాని దిగ్గజం : డా. కోడూరు ప్రభాకరరెడ్డి... 29

సాదత్ హసన్ మంటో : డా. దేవరాజు మహారాజు... 34

బాదామి చాళుక్యులు – వేంగి చాళుక్యులు : అరుణ పరిటి... 39

సరస సాహిత్యం : చెళ్ళపిళ్ళ సన్యాసిరావు... 48

జానపద జావళీలు : డా. పిన్ని చక్రపాణి... 51

తెలంగాణ నాటక సూచిక – పొట్లపల్లి రామారావు : డా. జె. విజయ్‌కుమార్‌జీ... 56

కావ్యము – నాటకము : సత్యనారాయణ చౌదరి... 62



తస్లిమా నస్రీన్ ప్రసంగ వ్యాసం : ముక్తవరం పార్థసారథి... 65

సాల్ – డేవిడ్ : కోడూరు పుల్లారెడ్డి... 69

భాగమతి : డా. ఎం. పురుషోత్తమాచార్య... 72

గిరిజన సంగీత వాయిద్యాలు : బొజ్జగాని భీమమ్మ... 74



మట్టి పొరలు : నాగరాజు రామస్వామి... 80

మా పిన్ని పల్లె – పెన్నేపల్లి : వి. వరలక్ష్మి... 84

జానపదుల ఇసిరెలు : డా. బాసని సురేష్... 89

హరమేఖలా : సాయిబాబా. ఐ... 92

వేదిక : రాయవరపు సత్యనారాయణ... 94


చిత్రాలన్నీ జాకీ లూయీ డేవిడ్ వేసినవే



జాకీ లూయీ డేవిడ్ (స్వీయ చిత్రం)

హెలెన్ – పారిస్



ముఖచిత్రం : జాకీ లూయీ డేవిడ్ (స్వీయ చిత్రం)

రెండవ అట్ట : హెలెన్ – పారిస్

మూడవ అట్ట : జినాడ్ – చార్లో బోనపార్టి

నాల్గవ అట్ట : మేడమోయిజలే గిమార్డ్ (టెర్ప్సిషోర్)

జినాడ్ – చార్లో బోనపార్టి





మేడమోయిజలే గిమ (టెర్ప్సిషోర్)

Scanned with CamScanner

# గిరిజన సంగీత వాయిద్యాలు

- బి. భీమమ్మ

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి మొత్తం 38 గిరిజన జాతులు వున్నట్టుగా ప్రభుత్వ రికార్డులు తెలియజేస్తున్నాయి. ఈ జాతులు వేటికవే ప్రత్యేకతను సంచరించుకుని మనుగడ సాగిస్తున్నాయి. జాతుల మధ్య వైవిధ్యం ఎంత స్పష్టంగా వుంటుందో, వారు ఆచరించే కళారూపాల మధ్య కూడా అంతే వైవిధ్యం స్పష్టంగా కనిపిస్తుంది. అడవులతో మమేకమై కొండ ప్రాంతాలకు దగ్గరగా నివసించే విధానంలో అందం జీవనశైలి మాత్రం ఒక్కటే. కాబట్టే గిరిజనులుగా వీళ్ళు వాసికెక్కారు. ఆదిమజాతులుగా ఆదివాసీలుగా గుర్తింపబడుతున్న గిరిజన కళారూపాలు గురించి, వారు ఉపయోగించే సంగీత వాయిద్యాల గురించి సామాన్యులకు పెద్దగా తెలియదు. ఈ క్రమంలో వారి వారి కళారూపాల్ని సంగీత పరికరాల్ని ఒకసారి గమనిస్తే ఆసక్తికరమైన అంశాలు తెలుస్తుంటాయి. ముఖ్యంగా ఇరు తెలుగు ప్రాంతాల్లో నివసించే వివిధ గిరిజన తెగలు, వారి వారి కళారూపాలు ప్రత్యేకతను సంతరించుకుని వున్నాయి. ఆదివాసీల జిల్లాగా గణతికెక్కిన ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో మధురాలు, కొలాములు, గోండులు, ప్రధానులు, దండారీలు, ఆంధ్రులు పేర్లతో గిరిజనులు జీవిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో "నాయికపోడులు" నివసిస్తున్నారు. వరంగల్, ఖమ్మం ఏజెన్సీ ప్రాంతాల్లో కొండరెడ్లు కోయలు నివసిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకా నల్లమల అటవీ ప్రాంతంలో చెంచులు నివసిస్తున్నారు. తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల్లో లంబాడీలు, ఎరుకలు, యానాదులు నివసిస్తున్నారు.

**గోండుల "గుసాడి" నృత్యం:**

ఆదిలాబాద్ ప్రాంతంలో నివసించే గోండులను రాజగోండులుగా పిలుస్తుంటారు. వీరు "గుసాడి" నృత్యాన్ని పర్వదినాల్లో ఆచరిస్తుంటారు. దీపావళి వీరికి పెద్ద పండుగ. దీపావళి సమయానికి పంటలు చేతికి రావడంతో "లక్ష్మీదేవి"ని ఆహ్వానిస్తూ వీళ్ళు గుసాడి నృత్యాన్ని ఆనందోత్సాహాలతో ఆచరిస్తారు. ఈ నృత్యాన్ని చేసేప్పుడు వుపయోగించే సంగీత పరికరలు వస్త్రాలంకరణలు ఎంతో వైవిధ్యాన్ని కలిగి వుంటాయి. ముఖ్యంగా గిరిజనులు ఉపయోగించే సంగీత వాయిద్యాలు వారి సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా వుంటాయి. ఆటవికులు ఉపయోగించే సంగీత వాయిద్యాలు అటవికమైనవి. వీటిని "ట్రైబో ఇనుస్ట్రుమెంట్స్" అంటారు. వీటిలో శబ్ద వాయిద్యాలు తంత్ర వాయిద్యాలు ప్రధానంగా వుంటాయి. గోండులు గుసాడీ నృత్య సమయంలో అతిథులుగా పొరుగు గ్రామాలకు తరలివెళ్ళి అక్కడ వున్న తమ తెగల వారితో మమేకమై సమిష్టిగా విందు వినోదాలతో పాటుగా నృత్యాన్ని ఆచరిస్తుంటారు. ఈ క్రమంలో గుసాడీ నృత్యాన్ని అనేది 20, నుండి 40 మందిదాకా కలిసి కొనసాగిస్తుంటారు. ఈ సమయంలో ప్రధానంగా తప్పెట్లు, కొమ్ము బాకాలు, వారి సంగీత వాయిద్యాలుగా వినియోగించబడుతుంటాయి. ఈ విధంగా గుసాడి నృత్యం ఒకే గ్రామంలో కాకుండా వివిధ ప్రాంతాల్లో నివసించే జాతి సమైక్యతకు నిదర్శనంగా పలు గ్రామాల్లో కలిసి కట్టుగా కొనసాగుతుండటం గమనించాల్సిన విషయం.

**వేషధారణ:** గుసాడి నృత్యం సమయంలో ధరించే

Scanned with CamScanner

ssue No : 1 Feb. 2018 ISSN No. : 2

NIERJ

# NEW INTERNATIONAL EMERGENT RESEARCH JOURNAL

UGC Approved List No. 63847

Chief Editor

Asst. Prof. A. V. Hingmire



Prathmesh Prakashan

Prathmesh Prakashan, Aurangabad

Scanned with CamScanner

| | |
|---|---|
| 10 | A STUDY OF EMOTIONAL INTELLIGENCE OF INTERMEDIATE STUDENTS IN MAHABUBNAGAR DISTRICT<br>K. ASHOK |
| 11 | భక్త రామదాసు సాహిత్యం - విశిష్టత<br>బొడిగె సాగర్ |
| 12 | 'ఎల్లి' నవల పాత్రలు - ఎరుకల వారి జీవన చిత్రణ<br>డా॥ బొజ్జగాని భీమమ్మ |
| 13 | తెలంగాణ ఉద్యమ కైత<br>జె. శంకర్ (పరిశోధక విద్యార్థి), తెలుగు శాఖ, ఉ.వి. |
| 14 | अंबाजोगाई तालुक्यातील ग्रामीण भागातील जिल्हा परीषद शाळेतील मुलींच्या कौटुंबिक वातावरणाचा शैक्षणिक प्रगतीवर होणारा परीणाम अभ्यासणे<br>प्रा. पोर्णिमा पांडुरंग तिडके |
| 15 | సామెతలు, పొడుపు కథలల్లో సాంస్కృతిక ప్రతీకలు<br>మద్దిరాల వెంకట్‌రెడ్డి |


Scanned with CamScanner

ORIGINAL ARTICLE

# 'ఎల్లి' నవల పాత్రలు - ఎరుకల వారి జీవన చిత్రణ

డా॥ బొజ్జగాని భీమమ్మ
సి-4, రూపాలి అపార్ట్‌మెంట్స్,
స్ట్రీట్ నెం. 9, తార్నాక,
హైదరాబాద్-500017.

1960 దశకంలో నవలా ప్రక్రియలో స్త్రీలు తమదైన ముద్రవేసుకుంటూ విజృంభించారు. అంతకు ముందెన్నడులేని చైతన్యం ఈ దశాబ్దంలో కనిపించింది. స్త్రీల భావాల్ని, ఆవేశాన్ని, అనురాగాన్ని వివిధ కోణాల్లో, వివిధ జీవన శైలుల ఆలంబనగా వ్యక్తీకరించడానికి మహిళా రచయితలకు "నవలా ప్రక్రియ" ఒక సాధనం అయ్యింది. ఈ విప్లవాత్మకమైన మార్పు అనేకానేక విమర్శలకు హేళనలకు ఒడిదుడుకులకు గురికాబడతూ నిలదొక్కుకోగలిగింది. స్త్రీ శక్తి అసమానమైనదనే వాస్తవం ఈ నవల ద్వారా మరోసారి నిరూపించబడిందని అర్థం చేసుకోవచ్చు. మహిళలు రాస్తున్నారు కాబట్టి నవలా ప్రక్రియ కాలక్షేపపు ప్రక్రియగా ఎగతాళి చేయబడినచోటే, శక్తివంతమైన రచనలు వెలుగుచూసి నవలా ప్రక్రియ మహిళల చేతుల్లో ఒక శక్తివంతమైన ప్రతిభావంతమైన ప్రక్రియగా గుర్తింపు పొందగలిగింది. ఈ క్రమంలో వచ్చిన నవలే అరుణ "ఎల్లి" నవల.

## రచయిత్రి పరిచయం :

విప్లవోద్యమ చైతన్యం నుండి పుట్టిన మహిళావాద రచయిత్రి అరుణ. నవలా ప్రక్రియలో వీరిని అరుణతారగా అభివర్ణించవచ్చు. దళిత స్త్రీవాద రచయిత్రిగా "ఎల్లి" నవల ద్వారా తనకంటూ విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న అరుణ ఇప్పుడు ఎందరికో ఆదర్శప్రాయం, ఆమె నవల ఒక పరిశోధనాంశం. ఆమె పాత్రలు వ్యాస విశ్లేషణలు, సమాజంలో అట్టడుగు జీవితాల్ని దగ్గర్నుండి చూసి జీవన చిత్రణ గావించిన ఎల్లి నవల. తరతరాలకు సజీవ దృశ్యకావ్యం.

## రచయిత జననం :

1955 అక్టోబర్ 11 న కృష్ణా జిల్లా ఉప్పులూరు గ్రామంలో కుందేటి వెంకటేశ్వరరావు, రాధాబాయి దంపతులకు అరుణ జన్మించారు.

Scanned with CamScanner